# చెరిసగం

-సర్వోత్తమ్

వచ్చేస్తుంది వరద! పొంగి ప్రవహిస్తుంటే గోదావరికి అడ్డూ ఆపూ ఏముంది? పల్లపుభూములన్నీ ముంపుతో పొర్లిపోయి నిండి పోతూంటే, అల్లకల్లోలమైన ప్రజలంతా ఎత్తు ప్రదేశాలు ఎక్కడున్నాయా అని దారీతెన్నూ వెతుక్కుంటూ, మిగిలిన మోయగల సామాను మోసుకుంటూ, భార్యాబిడ్డల్ని ఒక ప్రక్క చూసుకుంటూ, ముసలీ ముతకా దారిచూపిస్తా ఉంటే, గొడ్డూ గోదా గోదారికి వదిలేసి, జనం అటూ ఇటూ ప్రాణాలరచేతిలో పెట్టుకుని పరుగులు తీస్తున్నారు.

నీటి హోరు వింతైన భయంకర శబ్దం చేస్తూంటే, నీళ్లు సుడులు తిరుగుతూ పొంగుతోంది గోదారి!

ఆ సమయంలో కులం, మతం, చిన్నా పెద్దా తేడా లేదు. మనిషికి మనిషి. ఒకరికొకరు...అక్కడ సాయం!

ఆకాశం అంతా నల్లని మబ్బులు కమ్ముకుంటు న్నాయి. హోరుమని ఈదురుగాలులు వీస్తున్నాయి.

ముందు గూడు కోసం జనం తహతహలాడుతూ, ఎప్పుడూ కనీసం నైవేద్యం కూడా పెట్టని గుట్టమీద గుడిలో దూరి అక్కడి మంటపాల్లో చేరి, ఎవరు న్నారు? ఎవరు లేరు? ఏమైనారో అని లెక్కపెట్టుకుం టున్నారు పెద్దోళ్ళు.

ఆ గుట్ట మీద గుడి ఎవరు కట్టారో? ఏనాటిదో... పెద్దదే! ఆ ఊరికి పూజారి కూడా లేక మూతబడిపో యింది. దేవుడే దిక్కులేకుండా వున్నాడందులో.

చిన్నచిన్న చితుకులు మంటలేసి ఒకళిద్దరు ఆడోళ్లు, ఏదో వండుతున్నారు. పసిపిల్లల ఏడుపులు వినిపిస్తా ఉన్నాయి. అక్కడ, మిగతావాళ్ళు గుండెలు బిగపట్టుకుని కళ్లల్లో ఊపిరి నింపుకుని భయభ్రాం తులై ఒక ప్రక్క స్తంభాలకీ, మరొకరు గుడి గోడలకు చేరగిలబడి అడ్డదిడ్డంగా వున్న సామాన్ల మధ్య కూర్చు న్నారు.

"ఏరా రంగయ్యా! రాముడు ఏమైనాడురా?"

"పొద్దుగాల్నా చూశాను. పొలం పని చేసుకుంటు న్నాడు. ఏమైనాడో ఏమో!" అని అన్నాడు రంగయ్య.

"ఓయ్ భూపతీ! రాముడ్ని చూశావా?"

"లేదే! వాడి పెళ్లాం పిల్లలు అంతా వచ్చారే ఇక్క డికి!"

"ఇక్కడే ఉన్నారా? ఏరీ... ఓ... ఏమమ్మా లచ్చమ్మా! రాముడు గాని వచ్చాడంటే?" అని అడి గాడు రంగయ్య.

"మామ కనిపించలేదు. అదే దిగాలుగా ఉంది. ఏమైనాడో ఏమో?" అని ఏడ్చేసింది లచ్చి.

"వాడికేమే ! గజ ఈతగాడు మీ ఆయన. వచ్చేస్తా డులే! ఈ గుడి ఒక్కటే ఎత్తు గదా! తప్పకుండా ఇక్క డికే వచ్చేస్తాడు. ఏడవమాకు. వచ్చేస్తాడంటున్నానా? ఊరుకోయే!" అని అన్నాడు భూపతి.

"మరిచా... ఓ భూపతి మామా! రాగడు... రాగడే మైనాడు? కనిపించడం లేదే?" అని జ్ఞాపకం చేశాడు రంగయ్య.

"ఒసేయ్ సీతాలూ! మీ ఆయన రాగడేడీ?"

"వరదొచ్చేసింది. సామాన్లు తీసుకొచ్చేశాను. మా ఆయన మీకేమైనా అవుపిచ్చాడా? నాకసలే కంగారుగా ఉంది!" అంది సీతాలు.

"భయపడమాకు. మేమంతాలేమూ? ఆడూ... గజఈతగాడేలే!" అని అంటూ సీతాలుని పలకరించి సముదాయించాడు భూపతి.

గుడికి గోదారికి మధ్య ఊరు. గుడికి పల్లంలో ఉంది ఊరు. ఊరికి పల్లంలో ఉంది గోదారి.

గోదారిగట్టు మీద కుర్రకారు, పిల్లలు అంతా వింతగా చూస్తున్నారు గోదార్ని. నీళ్ళు సుడులు తిరు గుతూ, భయంకరంగా నురగలు కక్కుతూ తెరలుతెర లుగా వస్తా ఉంది!

"ఒరేయ్ రాగా! ఏంటిరా అదీ? నీళ్లలో కొట్టుకుపో తోంది దూకు!" అన్నాడు రాముడు.

ఇద్దరూ పోటాపోటీగా ఈదుకుంటూ, నీటిని వెనక్కి నెడుతూ ముందుకు సాగిపోతున్నారు నీళ్లల్లో. ఒక పెద్ద దుంగమీద ఎవరో పడుకుని ఉన్నారు. స్పృహ వుందో లేదో!

అటొకళ్లు ఇటొకళ్ళు నెట్టుకుంటూ ఆ దుంగను ఒడ్డుకి లాక్కొచ్చారిద్దరు.

ఆ కట్టెను చుట్టుకుని ఉందా శరీరం. కదలిక లేదు. ఆడమనిషి! శవమే. ఇటు తిప్పాడు రాగడు. ముప్పయి ఏళ్ల ఆడపడుచు. అందంగానే ఉంది. మెళ్లో మంగళసూత్రాలు, చంద్రహారం, నల్లపూసల గొలుసు. కాళ్లకు పట్టీలు, మట్టెలు. చెవులకి పోగులు న్నాయి.

ఇద్దరూ ఒకళ్ల మొహాలు ఒకళ్లు చూసుకున్నారు.

ఆ శవం నీళ్లకి ఉబ్బిపోయి ఉంది. శరీరం కుళ్ళు తుంది. నీటిమీద నుంచి వచ్చేగాలికి కొంచెం కొంచెం కంపువాసన వస్తోంది.

ఆత్రంగా చూస్తున్నారు చుట్టూ చేరిన పిల్లగాళ్లంతా.

"పొండిరా.... పొండి" అని రాముడు వాళ్లని తరి మాడు.

"భయపడతారు. తరుము ఇంకా!" అని అరి చాడు రాగయ్య.

"పొండిరా... పొండి! శవం?" అని అరిచాడు రాముడు.

దూరంగా చెట్లచాటుకు, గట్టు మీదకు పారిపో యారు పిల్లలంతా. అందులో ఒకడు "చచ్చిపోయిం దిరా! అది దెయ్యమవుద్ది! మా తాత సెప్పాడు. చచ్చి నోళ్లంతా దయ్యాలవుతారని!" మిగతా పిల్లలందరి మధ్యా నిలబడి కళ్లింత చేసుకుని, చేతులు తిప్పుతూ మూతి అదోలా భయంకరంగా పెట్టి వాళ్లకు చెబుతు న్నారు.

"ఇన్ని కబుర్లు చెబుతున్నావ్. నువ్వెప్పుడైనా దెయ్యాన్ని చూశావురా?" అని ఇంకోడు అడిగాడు.

"దెయ్యమే ... దెయ్యమంటే బాబోయ్ చచ్చేంత భయం? పెద్దనోరు, పళ్ళు, కళ్ళు తెరిచి ఇలా గుడ్లు పెద్దవి చేసి ఒక్క ఉరుము ఉరిమిందంటే... నాసామి రంగా... ప్రాణాలు రా!" అని ఒక పిల్లోడు పరుగు.

మిగిలినోళ్లంతా వాడి వెంటే గుడివైపుగా ఒకటే పరుగే పరుగు.

శవం మీద నగలన్నీ తీశాడు రాగడు.

"ఒరేయ్... రాముడూ! నీకూ నాకూ చెరిసగం"

"సరే నీ ఇష్టం"

"ఈ గొలుసు నాకు! ఈ చెవులవి, మంగళసూ త్రాలు నీకు! గాజులు ఇద్దరికీ చెరొకటి!" అన్నాడు రాగడు.

"ఒరేయ్ కాళ్లపట్టీలు అవీ నాకు!" అని అన్నాడు రాముడు.

"సరేలేరా... నువ్వే తీసుకో!"

ఇద్దరూ ఆ నగల్ని గుడ్డల మూటలుగా కట్టుకుని బొడ్లో మొలకు చుట్టుకున్నారు.

"ఒరేయ్! పెద్దోళ్లు వస్తున్నారుగానీ! ఆళ్లకేం చెప్ప మాకు?"

"లేనిపోని చిక్కులు. నాకు తెలియదేంటి?" అని అన్నాడు రాగడు.

భూపతి, రంగయ్య, కామరాజు, ఇంకో ఇద్దరు పరుగుల మీద పైనుంచి ఆయాసపడ్తూ వచ్చారు.

"ఒరేయ్ రాముడూ! అటు చూడు నీళ్లలో. అల్లంత దూరాన ఓ పెద్ద చెట్టుకొట్టుకొస్తుంది. దూకు దామేంటి?" అని అన్నాడు రాగడు.

అనుకోవడం ఏమిటి ఇద్దరూ నీళ్లలోకి దూకేశారు. ఈదుకుంటూ ఆ చెట్టువైపు వెళ్లారు. పైనుంచి వచ్చే నీళ్ళు సుడులు తిరుగుతూ చెట్టును నది మధ్యకు తోసేస్తా వుంది. అయినా లెక్కచెయ్యలేదు ఇద్దరూ!

''ఏమై పోయారో అనుకున్నాం గానీ వాళ్లిద్దరూ ఇక్కడ మంచీ పనే చేస్తున్నారు భూపతిగారూ'' అని కామయ్య నోట్లో చుట్ట పెట్టుకుని అగ్గిపుల్ల వెలిగించి అంటించుకుంటున్నాడు.

''ఈ శవమే గావును. పిల్లలంతా దెయ్యం దెయ్యం అంటున్నారు? ఎవరూ ఈ ఆడకూతురు? నీకేమైనా ఎరుకా రంగయ్యా?'' అని అడిగాడు భూపతి.

''ఎక్కడా సూసిన గాపకం రావటంలా?''

''ఈయన్నీ మనకెందుకు గానీ, పోలీసోళ్ళు వచ్చారంటే లేనిపోని చికాకులు. తలనొప్పి! ఏటంటావ్ రంగయ్యా?'' అన్నాడు భూపతి.

''మన యీరులు ఇద్దరూ మాసెడ్డ ఘటికులల్లే ఉన్నారే! చూడు. ఆ చెట్టు నెట్టా లాక్కొస్తున్నారో?''

''రాగడు, రాముడు ఇసుమంటి సమయాల్లో ఉండాల్సిన మడుసులే భూపతీ! కదూ!'' అని అన్నాడు రంగయ్య.

''ముందు యీళ్ళ పెళ్లాలు ఆడ గోలచేస్తున్నారు. యీళ్లకు చెప్పాలి!''

వీళ్లంతా ఇక్కడ ఇలా మాట్లాడుకుంటా వుంటే, ఆ చెట్టును ఒడ్డుకు లాక్కొచ్చాడు రాముడు. రాగడు ఒడ్డు మీదకి వచ్చాడు.

''ఉత్తి చెట్టే!''

అంతవరకూ ఎక్కడ ఆచెట్ల కొమ్మల్లో దాక్కుని, భయంతో నక్కి ఉందో గాని... 'బుస్' మన్న శబ్దంతో దూరంగా వచ్చేశారిద్దరూ. పది అడుగుల నల్ల త్రాచు! లేచి నిలబడి పడగ ఇలా ఆడించింది ఒక్క నిముషం.

చెట్టుకొమ్మ మీంచి నీళ్లల్లో దూకింది. మళ్లీ కనిపించ లేదు. ఆ నీళ్లల్లో మాయమైపోయింది.

ఒక్కసారిగా బిగపట్టిన ఊపిరి వదిలిపెట్టారంతా.

''హమ్మయ్యా! యింకా నయం. చెట్టు లాక్కొస్తుండగా మా మీద కొచ్చింది గాదు. ఈ రోజున లేచిన వేళావిశేషం మంచిదయింది'' అని అంటూ సంతోషంగా పళ్లకిలించాడు రాముడు.

''ఒరేయ్! మీ కొంపలు కూలా! మీరేమైనారో అని మీ పెళ్లాలు అక్కడ ఒకటే లబోదిబోమని ఏడుస్తున్నారాగుళ్ళో. పదండి!''

''అందరం ఒకేచోట ఉందాం!''

''కలిసి బ్రతుకుదాం రండిరా!''

''ఒరేయ్ రాగా! అటు చూడరా! ఒక గుడిసె పై కప్పు కొట్టుకొస్తుంది'' అన్నాడు రాముడు.

వాళ్ల మాటలకు మండిపడుతూ రంగయ్యకు కోపం వచ్చింది.

''ఒరేయ్! రాగా, రాముడూ మీకే చెప్పేది! అక్కడ మీ పెళ్లాలు సీతాలు, లచ్చమ్మ ఇద్దరూ ఏడుస్తున్నార్రా?'' అన్నాడు.

''వచ్చేస్తున్నాం సామీ!'' అని అన్నాడు రాగడు. అని అంటూనే నీళ్లల్లోకి దూకేశాడు.

రాముడు ఎందుకో నిలబడి చూస్తా ఉండిపోయాడు.

''నది మధ్యలో ఉందది. వరద పెరుగుతున్నది. జాగ్రత్త. తొందరగా వచ్చెయ్!'' అని అంటూ అరిచాడు రాముడు.

'మాట యినిపించుకోడు వెధవ. నువ్వైనా పైకి గుళ్లోకి వెళ్లరా! ఇదిగో... నీ లచ్చిమి దిగాలుపడి ఏడుస్తావుంది గాని ఎల్లెళ్లు!'' అని అన్నాడు రంగయ్య.

ఒక ప్రక్క రాగణ్ణి తిరిగి చూస్తా పైకి అడుగులు ఏశాడు ఇష్టం లేకపోయినా రాముడు.

అప్పటికే పెద్ద పెద్ద అడుగులు వేస్తూ నీళ్లల్లో ముందుకు దూసుకుపోతున్నాడు రాగడు. 'ఎందుకో అలుపు అనిపిస్తా ఉంది! అయినా సరే.. దాన్ని చేరుకోవాలి' అనుకున్నాడు మనసులో.

తళుక్కుమని ఒక పెద్ద కాంతి తళతళమంటూ ఆకాశంలో ఇష్టం వచ్చినట్టు మెలికలు తిరిగిపోయింది. ఫెళఫెళమంటూ ఒక పెద్ద ఉరుము ఉరిమింది. సన్నగా చినుకులు మొదలయ్యాయి. ఉన్నట్టుండి మబ్బులు దట్టంగా కమ్మేసి చిమ్మచీకటి అయిపోయింది. ముందు ఏమీ కనిపించడంలేదు అనిపిస్తుంది.

ఇంకొక్క రెండు బారలు చాలు.



## సమ్‌థింగ్ స్పెషల్



★ మా ఆయనకు నేనే స్వయంగా వండి పెడతాను అంటూ తెగ ఇదిగా చెబుతుంది శ్రీదేవి. ఆమె నటనలాగే వంట కూడా బావుంటుందని అనుకోవచ్చా?

★ కాజోల్ తన హబ్బీకి కొసరి కొసరి తినిపిస్తుందిట. తన బెటరాఫ్ ప్రేమను చూసి ఐసైపోతున్నాడుట అజయ్ దేవ్‌గన్.

★ గోవిందా ఎక్కడున్నా తన భార్య సునీత వంటలే తింటూ వళ్ళు కాపాడుకుంటున్నాడుట!


## ఛా...నిజమా!

★ అమీషాపటేల్ ఓ ఆరకరాల తెలుగు హీరోతో ఎఫైర్ మొదలెట్టిందని బాలీవుడ్‌లో కొందరు చెవులు కొరుక్కుంటున్నారు.

★ నగ్మా చెల్లెలు జ్యోతిక ఓ తమిళ హీరోతో పర్సనల్‌గా డ్యూయెట్ (సినిమా కోసం కాదు) పాడుతోందిట.

★ రోజా ఓ తెలుగు హీరోపట్ల కినుక వహించిందిట. తనకు అవకాశాలు రాకుండా ఆ హీరోనే అడ్డుపడుతున్నాడని ఆవిడగారి ఫీలింగ్. నిజం చెప్పాలంటే తెలుగులో ఆమె టాలెంట్ ఎవరూ ఉపయోగించుకోవడంలేదని కొందరి గుసగుస.

-విరజ




కానీ ప్రవాహం వేగం పెరిగింది. ఆ గుడిసె నదికి అటుప్రక్కగా తిరిగి ఇంకో దిక్కుకు వేగంగా పోతోంది.

ఒక్కసారి దమ్ము బిగపట్టి నాలుగు బారల్లో రాగడు దాన్ని పట్టుకున్నాడు. ఆ పైకప్పుకున్న బయటికి పొడుచుకువచ్చిన కర్ర ఒకటి చేతికి తగిలింది. నెమ్మదిగా దాన్ని పట్టుకుని, ఆ పై కప్పు మీదికి శరీరాన్ని విసురుగా గుంజుకున్నాడు. శరీరం నీటిమీద తేలిగ్గా పైకి లేచింది. కప్పు మీద కూచున్నాడు.

చినుకులు జోరుగా పడుతున్నాయి. చాలాసేపు నీళ్లల్లో తడిసి శరీరం వణికిపోతూ ఉంది. నీరసం వచ్చేసింది. ఒక్క క్షణం ఏదో తెలీకుండా కళ్లు మూసుకుపోతున్నట్లయింది. నెత్తి మీద నుండి పడుతున్న వర్షపు చినుకులు చూపుని నిండుగా కమ్మేస్తున్నాయి. వర్షం పెరిగింది. ఉరుములు, మెరుపులు ఎక్కువయ్యాయి.

ఒక తాటాకు ఊడి చేతికొచ్చింది. పెద్ద కంత అయ్యింది. లోపలికి చూశాడు. ఒక ఆడ, మగ ఇంటిపై కప్పు కింది దూలం మీద నీళ్లల్లో తేలియాడుతూ మసకగా ఉరుములు, మెరుపుల వెలుతురులో కనిపించారు.

'శ్రమపడ్డదానికి ఫలితం దక్కింది!' అని అనిపించింది రాగడికి.

బాగానే లాభం వస్తుంది అని కళ్ళు పెద్దవి చేసి మరీ చూశాడు. అవును నిజమే! పెద్ద ఉరుము ఉరిమింది. దగ్గరగా పిడుగు పడినట్టుగా భయంకరమైన శబ్దమయ్యింది.

వాన నీటి ధారలు కళ్లను పూర్తిగా మూసేస్తున్నాయి. ఆకాశం వంక చూశాడు. చిమ్మచీకటి. చుట్టూ నీళ్లు. ఒక్కసారి ఒళ్ళు ఝల్లుమంది. భయం అంటే ఏంటో అప్పుడనిపించింది. విపరీతమైన నీరసంతో ఒళ్లు చల్లబడుతున్నట్టు అనిపించింది. బొడ్లోంచి బాటిల్ తీసి గబగబా రెండు గుక్కలు తాగాడు.

ఒక పక్క మూసుకుపోతున్న కళ్ళు. బలవంతంగానైనా తెరవాలనుకున్నాడు. సాధ్యం కాలేదు. కళ్ళు మూసేశాడు. మత్తు పూర్తిగా ఆవహించింది.

నీళ్లల్లో ఈ రకంగా కొన్ని మైళ్ళు దిగువకు అటు పక్కగా అవతలి ఒడ్డు దగ్గరగా తేలిపోతూ ఉంది పై కప్పు.

ఒక్కసారిగా టక్కున మెలకువ వచ్చింది. ఎక్కడున్నానా అని జ్ఞాపకం వచ్చేసరికి శరీరం పూర్తిగా స్వాధీనంలోకి వచ్చింది. గుటకలు మింగుతూ లేచి కూర్చున్నాడా పై కప్పు మీద!

ఇప్పుడు చినుకు పడడంలేదు. నక్షత్రాలు ప్రకాశం తగ్గిపోయి వెలవెలపోతున్నాయి. ఆకసం సన్నని ఎర్రటి రక్తపు జీరను పైకి విరజిమ్మింది. అక్కడక్కడా పక్షులు ఎగురుతూ ఉన్న ధ్వనులు. నీటి ప్రవాహపు హోరు శబ్దం మాత్రం అలానే ఉంది. కానీ తగ్గినట్లనిపించింది.

తూరుపు తెలతెలవారుతూ ఉంది.

కంతలోంచి గుడిసెలోకి తొంగి చూశాడు. దూలం మీద ఆ ఇద్దరూ అలాగే పడి ఉన్నారు.

ఒక పొడవాటి కర్రకి ఒక తాటి ఆకు కట్టాడు. వేలాడుతున్న కొబ్బరితాడుతో గట్టిగా. దాన్నే తెడ్డుగా వేయడం మొదలుపెట్టాడు. ఒడ్డు నలభై గజాల దూరంలో కనిపిస్తుంది. బలంగా నీటిని వెనక్కి తోయడం మొదలుపెట్టాడు రాగడు.

సరగుడు తోటలోకి పోయింది పైకప్పు. పోయి పోయి అక్కడ నేలకు తగులుకుంది. చుట్టూ చూశాడు. జనం ఎవరూ కనిపించడంలేదు. అది ఏ ఊరో? తెలియదు. మొత్తానికి బ్రతికి బయటపడ్డాడు రాగడు. నెమ్మదిగా బురదలోకి దిగుతూ కాలు క్రింద పెట్టాడు నేల మీద.

ఆ ఇంటి పైకప్పు మీంచి తాటి ఆకులు అన్నీ తీసేసి, వాళ్లిద్దర్నీ చెరొక భుజం మీదేసుకుని బరువు మోసుకుంటూ పొడిగా ఉన్న నేలవైపు అడుగులేశాడు. నీరసంతో అడుగులు తడబడుతూ ఉంటే కాలుజారి కిందపడిపోయాడు. ఆ శవాలు కూడా క్రింద పడిపోయాయి.

గబగబాలేచి ఆ ఆడమనిషి శవం దగ్గరికెళ్లాడు. బోర్లాపడిపోయి వుంది. ఆ మగాయన ఒక ముసిలోడు. ఆమె చెయ్యిపట్టుకుని వున్నాడు. చలికి, నీళ్లల్లో నాని శవాలు బిగుసుకుపోయి ఆ పట్టు పట్టిన చేతులు ఒక పట్టాన విడివడడంలేదు. ఆశ్చర్యపోయాడు. గెడ్డం క్రింద చెయ్యేసుకుని అలానే ఉండిపోయాడు రాగడు.

జీవితాంతం కలిసుంటానన్న మాటకి కట్టుబడినట్టుగా, ముసలితనం మీదికి వచ్చినా, వరదప్రమాదం మీదికొచ్చినా, ప్రాణాలు పోయినా, అలానే చెయ్యి పట్టుకుని వుండిపోయారు అంటే ఎంత అదృష్టవంతులు వాళ్ళు!

కళ్లు చెమ్మగిల్లాయి. 'ఎవరో? ఏమో? నాకెందుకు? ఏదో ఆశ తన్ను వెంటాడబట్టే, వెనకనుంచి పిలుస్తున్నా, నా సీతాలు ఏడుస్తుందని తెలిసినా, ప్రాణాపాయం అని తెలిసినా ఏటిలో దూకాడు. తిరిగి రాకపోయేటప్పటికి అక్కడ సీతాలు ఎంత గోలచేసేస్తుందో! గుబులయింది. గబగబా పనిపూర్తి చేసుకుని వెనక్కి వెళ్లిపోవాలి' అని అనుకున్నాడు మనసులో.

తీర్మానించుకుని ఆ ఆడామె మెడ తడిమాడు. పసుపుతాడు చివర రెండు మంగళసూత్రాలు మిలమిలలాడాయి. తీసుకున్నాడు. చెవులు చూస్తే బోసిగున్నాయి. చేయిపట్టుకుని ఇటు తిప్పాడు.

ఆ ముంజేతి మీద ఓ పచ్చబొట్టు.

'రాగడు' అని ఉంది.

కళ్లు తిరిగిపోయాయి. గబగబా ఆమెను ఇటు తిప్పాడు. ఆ ముసలాయన్ని ఇటు ప్రక్కకు తిప్పాడు.

''అమ్మోయ్! నాయనోయ్!'' ఒక్కసారిగా గట్టిగా అరిచి ఏడ్చేశాడు. కళ్ల వెంట గోదారంత వరదలు పొంగాయి కన్నీళ్లు.

''సీతాల్ని పెళ్లి చేసుకున్నందుకు పొమ్మన్నావనే కదా మిమ్మల్నొడిసి వచ్చేశాను! మీరు సుఖంగా ఉన్నారను

కుంటే ఇదేం కర్మ?''

''నా ఆశ నన్నింత పనిచేసింది. అమ్మ మెళ్లో మంగళసూత్రం తీసిన కొడుకెక్కడైనా ఉంటాడా ఈ పెపంచకంలో. నానే! నానే!'' అని అంటూ గుండెలు బాదుకున్నాడు.

''నేను ఇక్కడకొచ్చి ఏదో దొరుకుతుందని ఆశతో అనుకుంటే, నాచేతికి దొరికింది మీరా? నాతలరాత!'' అని ఇంకోసారి ఏడుస్తూ నెత్తీనోరు బాదుకున్నాడు.

''చేయి విడిపోకుండా... చచ్చిపోయారిద్దరూ! ఓరి నాయనోయ్! మా అమ్మని కడదాకా ఎలా సూస్కున్నావో ఇదే నిదర్శనం'' అని అంటూ కంటికి మింటికి ఏకధారగా ఏడుస్తా వున్నాడు.

ఒక పక్క హెలికాప్టర్ మోత వినిపించింది.

మోటారు లాంచీల మోత ఇంకో ప్రక్కనుంచి.

దిగారు జవాన్లు. అందులోకి ఎక్కించాడు రాగడు తల్లిదండ్రుల శవాల్ని. ఊరు పేరు అడిగారు. అంతే మాట్లాడింది రాగడు!

లాంచీ ఊరు ఒడ్డుకొచ్చేసరికి ఊరి జనం అంతా అక్కడ చేరి ఎదురుచూస్తున్నారు. కొంతమంది పోలీసులు కూడా ఉన్నారు. రాగడు లాంచీ దిగాడు.

అక్కడున్న పోలీసోలిద్దరు ''తప్పుకోండి! ఏంటి చేద్దాం చూస్తున్నారు. పొండి! పొండి'' అని అంటూ జనాల్ని దూరంగా తరిమారు. సీతాలు పరుగునవచ్చి ''మామా !'' అంటూ చుట్టుకుపోయింది.

శవాలు రెండూ దించారు లాంచీలోంచి!

''మా అమ్మ!...అయ్య!'' అని అన్నాడు పంటిబిగువున రాగడు. ఒక్కసారిగా ''మా అయ్యో! అమ్మో!'' అని ఒక్కసారి ఘొల్లుమని ఏడుస్తూ చతికిలబడిపోయాడు రాగడు. అందరూ చుట్టుముట్టేశారు. వాళ్ల అమ్మ మంజేతి మీద 'రాగడు!' అని ఉన్న పచ్చబొట్టు చూపించాడందరికి. సీతాలు కూడా ''ఓ అత్తో మాయ్యో!'' అని అంటూ వాలిపోయింది. అందరూ ఆ శవాలు రెండూ రాగడి అమ్మ, అయ్యవే అని తెల్సుకుని, ఒకళ్లకొకళ్ళు ఏవేవో మాట్లాడుకోవడం మొదలుపెట్టారు.

''సరేలే! ఎక్కడ దొరికాయ్ ఈ శవాలు?'' అని అడిగాడో పోలీసు కానిస్టేబుల్.

''మా అమ్మ.. అయ్య వరదల్లో చచ్చిపోయారు!'' కంఠం బొంగురుపోయి ఏడుస్తూ అన్నాడు.

''శవపంచాయితీ చెయ్యాలి. ముందు తప్పుకోండి. పోలీస్‌స్టేషన్‌కి తీసుకెళ్లాలి'' అని అన్నాడింకో కానిస్టేబుల్.

ఒక పోలీసాయన వంగి ఆడ శవం వంక చూస్తూ ''మెడలో మంగళసూత్రాలుండాలే!'' అని అన్నాడు.

రాగడు మాట్లాడలేదు. అవి తన బొడ్లో ఉన్నాయి.

''మీ నాయనే గదా ఈయన! ఆయన బ్రతికుండగా... మీ అమ్మ మెళ్ళో మంగళసూత్రాలేవయ్యాయి?'' అని అడిగాడు.

''ఎక్కడ... చచ్చిపోయాడుగా... ఆయన కూడా...'' అని అన్నాడు ఏడుస్తూ.

''ఆ ఏడుపాపు!'' అని కసురుకుని ''ఈ వరదల్లో గదా ఇద్దరు కలిసి చచ్చిపోయింది. ఆ చేతులు ఇద్దరివి వూడిరావడం లేదు!''

''మాట దాచెయ్యకు. రాముడి దగ్గర్నించి ఆడి దగ్గరున్న నగలు తీసుకున్నాం. నీ దగ్గరున్న నగలు ఏవి? వాడు అన్నీ చెప్పేశాడు. మీరిద్దరూ పంచుకుంటార్రా శవాలమీద నగలు? మర్యాదగా తీయి బయటికి. అవి కూడా బయటికి తీస్తావా? పోలీస్ స్టేషన్‌కొస్తావా?'' అని గుడ్లురుముతూ ఇంకో కానిస్టేబుల్ ముందుకొచ్చి మరీ గుచ్చిగుచ్చి అడిగాడు.

కొంచెం దూరంలో రాముడక్కడే తలదించుకుని నుంచున్నాడు. రాగడు రాముడు వంక చూశాడు. వాడు నిట్టూర్చాడు.

''ఎక్కడ పెట్టావ్. తీయ్ బయటికి?!'' అని అంటూ లాఠీ పైకెత్తాడు.

''తీసిచ్చెయ్ మామా ! మనకెందుకు శవాలమీద నగలు? ఇచ్చెయ్ మామా!'' అంటూ సీతాలు అడ్డం వచ్చింది.

ఇక లాభం లేదనుకుని రాగడు బొడ్డుకు కట్టిన మూట విప్పి అన్నీ ఇచ్చేశాడు. అవి అందుకుంటూ గభాల్న జేబులో పెట్టేసుకున్నాడు ఒక కానిస్టేబుల్.

''ఇందాక రాముడిచ్చిన నగలు నీ దగ్గరున్నాయి కదరా! వుండనీయ్'' అని అంటూ ఇద్దరూ కళ్లతో ఏవో మాట్లాడుకున్నారు.

''మీరిద్దరూ పోలీస్‌స్టేషన్‌కు పదండి!'' అని రాగణ్ణి, రాముణ్ణి పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లారు.

ఆ మూడు శవాల్ని ఆసుపత్రికి పంపడానికి ఎడ్లబండిలో ఎక్కించారు.

పంచాయితీలో శవాల ఒంటిమీద బట్టలు తప్ప ఇంకేం లేవు అని ఇంక ఏవేవో రాసుకున్నారు.

గజ ఈతగాళ్ళుగా శవాల్ని ఒడ్డుకి తీసుకొచ్చినందుకు ఇద్దరికీ చెరో అయిదువందలు బహుమానంగా ఇచ్చారు.

''మా అమ్మ...అయ్య!'' అని అన్నాడు బిక్కమొహంతో ఎస్.ఐని చూసి రాగడు.

''ఆసుపత్రిలో పోస్టుమార్టం అయిన తరువాత ఈ శవాలు మీకప్పగిస్తారు! ఇక వెళ్లచ్చు!'' అని అన్నాడు ఎస్.ఐ.


వచ్చిన ఐదొందల తోటి ఆ శవాలు దహనం చేసి ఇంటికొచ్చేసరికి, ఇంట్లో ఓ మూల దీపం వెలిగించింది సీతాలు. ఆ వెలుగులో అమ్మా... నాయనా, ఆ భగవంతుడు కనిపించారు రాగడికి.

గోదారి శాంతించింది. మరుసటిరోజు పేపరులో ''పోలీసుల పర్యవేక్షణలో మూడు శవాల వెలికితీత!'' అని పడింది.

శవాల కోసం పడరాని పాట్లు పడిందొకళ్ళు... సొమ్ములు జేబులో వేసుకుని ఫొటోలకు ఫోజులిచ్చిందొకళ్ళు!

★

## ఒకేపని



''మా మేనేజరు చేసే పనే నేనూ చేసేది'' అన్నాడు రామం.

''అదెలా, నువ్వు క్లర్క్‌వి కదా?''

''కావచ్చు. జీతాలు తేడా అంతే. ఆయన ఎ.సి.రూములో కూర్చొని నిద్రపోతే, నేను టేబుల్‌పై తలవాల్చి నిద్రపోతాను.''

## చదవలేదు

పరధ్యానపు ప్రొఫెసర్‌తో భార్య అంది, ''ఏమండీ టెలిఫోన్ కంపెనీ వాళ్ళొచ్చారు. కొత్త డైరక్టరీ తెచ్చారు.''

''పాతదే ఇంకా పూర్తిగా చదవలేదు. వాళ్ళను వచ్చే వారం రమ్మను'' అన్నాడు ప్రొఫెసర్.

**- పి.స్వరాజ్యలక్ష్మి** (హంపసాగర)

## ఫోన్‌కాల్

పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో ఫోన్ మ్రోగింది. ''మా పక్కింటాయన సర్వారావు కర్రల అడితీలో డ్రగ్సు దాచటం నేను చూసాను సార్.''

సర్వారావు కర్రల అడితీ మీదకి పోలీసుదళం దండయాత్ర చేసింది. గొడ్డళ్ళతో కర్ర దుంగలన్నీ పగలగొట్టారు పోలీసులు. పాపం, వాళ్ళకెక్కడా డ్రగ్సు కనిపించలేదు. పోతూ పోతూ సర్వారావువైపు గుర్రుగా చూసి వెళ్ళిపోయారు పోలీసులు.

ఆరాత్రి సుబ్బారావు సర్వారావుని పిల్చి అడిగాడు, ''పోలీసులు వచ్చి నీ కర్ర దుంగలన్నీ పేళ్ళు పేళ్ళుగా పగలకొట్టిపోయారుగా!''

సర్వారావు చిరునవ్వు నవ్వాడు. ''థేంక్స్ బ్రదర్! నీ ఫోన్‌కాల్ ధర్మమా అని కూలివాళ్ళని పెట్టే బెడద తప్పింది నాకు.''

''వెరీగుడ్! ఈరాత్రి నువ్వు పోలీసులకి ఫోన్‌చేసి మా గార్డెన్‌లో డ్రగ్సు దాచిపెట్టానని చెప్పు. వాళ్ళొచ్చి మా గార్డెనంతా కాస్త దున్నిపెడతారు.'' అన్నాడు సుబ్బారావు.

**- తటవర్తి రామచంద్రరావు** (న్యూఢిల్లీ)

